# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 21-07-2025** **సమయం : 1.20 గంటలు**

# ముఖ్యాంశాలు

**1. వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లో అర్థవంతమైన చర్చలు జరగాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆకాంక్షించారు.**

**2. ఎలక్ట్రానిక్ కాంపోనెంట్స్ విధానంపై సంబంధిత అధికారులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈరోజు సమీక్ష నిర్వహిస్తున్నారు.**

**3. గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని హోంశాఖ మంత్రి వి. అనిత పేర్కొన్నారు.**

**4. మారుమూల ప్రాంతాలకు రహదారుల సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తున్నామని రహదారులు, భవనాలశాఖ మంత్రి బి.సి జనార్దన్ రెడ్డి తెలిపారు.**

**5. రాష్ట్రంలో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలకు విద్యుత్ ఇబ్బందులు లేకుండా అధికారులు అందుబాటులో ఉండాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశించారు.**

==========================

ఢిల్లీలో పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఈరోజు నుంచి ప్రారంభమైయ్యాయి. ఈ సమావేశాలకు హాజరయ్యేందుకు పార్లమెంట్‌కు చేరుకున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాత్రికేయులతో మాట్లాడుతూ, ఈ సమావేశాలు దేశానికి గర్వకారణమైనవని, వర్షాకాల సమావేశాలు ఫలప్రదం కావాలని ఆకాంక్షించారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో భారత పతాకం ఎగరడం దేశ ప్రజలందరికీ గర్వకారణమని అంతరిక్ష యాత్రలో ఇదో ప్రేరణ అని ప్రధానమంత్రి పేర్కొంటూ,

వాయిస్ 30 సెకన్లు

కాగా ఉభయ సభలు ప్రారంభమైన కాసేపటికి విపక్షాల గందరగోళాల మధ్య లోక్ సభను 2 గంటల వరకు స్పీకర్ వాయిదా వేశారు. రాజ్య సభలో జరిగిన ప్రశ్నోత్తరాల సమయంలో ఎయిరిండియా విమానప్రమాదంపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు ప్రసంగించారు. అంతర్జాతీయ పౌర విమానయాన మార్గదర్శకాల ప్రకారం దర్యాప్తు జరుగుతోందని తెలిపారు.

--------------------------

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈరోజు పలు అంశాలపై సమీక్ష నిర్వహిస్తున్నారు.

అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో జరుగుతున్న ఈ సమావేశంలో ఎలక్ట్రానిక్ కాంపోనెంట్స్ విధానంపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్నారు. అనంతరం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యంపై సమీక్ష నిర్వహిస్తారని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

ఇలా ఉండగా.. ఇటీవల విజయవాడలో నిర్వహించిన గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీపై అమరావతి డిక్లరేషన్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈరోజు క్యాంపు కార్యాలయంలో విడుదల చేశారు. రాష్ట్రంలో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిని ప్రోత్సహించేందుకు ఈ డిక్లరేషన్ ఉపయోగపడుతుందని చంద్రబాబు నాయుడు తెలిపారు.

---------------------------

గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని హోంశాఖ మంత్రి వి. అనిత తెలిపారు. శ్రీసత్య సాయి జిల్లా మడకశిరలో మంత్రి ఈరోజు పాత్రికేయులతో మాట్లాడుతూ, ఉపాధి అవకాశాల కల్పనకు ఉద్యోగ మేళాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. రాయలసీమలో పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలుపుతూ,

వాయిస్ 32 సెకన్లు

---------------------------

రాష్ట్రాన్ని మాదక ద్రవ్య రహిత ఆంధ్రప్రదేశ్‌గా మార్చేందుకు కృషి చేస్తున్నామని ఈగల్ టీం ఐజీ రవికృష్ణ తెలిపారు. విజయవాడలో రాష్ట్ర ఈగల్ విభాగం, డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్‌ల ఆధ్వర్యంలో "ఓపియాయిడ్ డ్రగ్ దుర్వినియోగాన్ని నిరోధించడం" అనే అంశంపై ఈ రోజు నిర్వహించిన రాష్ట్ర స్థాయి కార్యశాలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐజీ రవికృష్ణ పాత్రికేయులతో మాట్లాడుతూ, మాదక ద్రవ్యాల నియంత్రణకు రాష్ట్ర వ్యాప్తంగా ఆపరేషన్ గరుడ 2.0 ను నిర్వహిస్తున్నామని తెలిపారు. వైద్యుల సూచనలు లేకుండా మత్తు మందులు మెడికల్ దుకాణాల నిర్వాహకులు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు చేపడతామని రవికృష్ణ హెచ్చరించారు.

---------------------------

రాష్ట్రంలో మారుమూల ప్రాంతాలకు రహదారుల సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తున్నామని రహదారులు, భవనాలశాఖ మంత్రి బి.సి జనార్దన్ రెడ్డి తెలిపారు. తిరుపతిలో మంత్రి ఈరోజు పాత్రికేయులతో మాట్లాడుతూ, రాష్ట్రంలో 25వేల కిలోమీటర్ల మేర గుంతలు పడిన రహదారులకు మరమ్మతులు చేపట్టామని తెలిపారు. అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు వంటి పథకాలను అమలు చేయనున్నామని మంత్రి తెలియజేస్తూ,

వాయిస్ 22 సెకన్లు

---------------------------

విద్యుత్ స్మార్ట్ మీటర్ల ఏర్పాటు ద్వారా వినియోగదారులపై ఎటువంటి అదనపు ఛార్జీలు ఉండవని రాష్ట్ర తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ –ఈపీడీసీఎల్ ముఖ్యాధికారి ఈ. పృథ్వీతేజ్ ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులకు అందించే సేవల్లో పారదర్శకతను మరింతగా పెంచేందుకు మాత్రమే కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పునరుద్ధరించిన పంపిణీ రంగం–ఆర్‌డీఎస్ పథకంలో భాగంగా అన్ని రాష్ట్రాల్లో స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేస్తున్నారని చెప్పారు. స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేసే ముందు వాటి ప్రత్యేకతలు, ప్రయోజనాలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. వీటిని అమర్చే సమయంలో ఛార్జీలు, నగదు చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. స్మార్ట్

మీటర్లు పాత మీటర్ల కంటే ఎక్కువ విద్యుత్ వినియోగాన్ని నమోదు చేయవని తెలిపారు.

------------------------------

రాష్ట్రంలో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలకు విద్యుత్ ఇబ్బందులు లేకుండా అధికారులు అందుబాటులో ఉండాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశించారు. వర్షాల ప్రభావంపై శ్రవణ మాధ్యమం ద్వారా విజయవాడ పరిధిలోని విద్యుత్ శాఖ అధికారులతో మంత్రి ఈ రోజు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ, వర్షాలు, ఈదురుగాలుల వల్ల కూలిన కరెంటు స్తంభాలను పునరుద్ధరించాలన్నారు. తెగిన విద్యుత్ తీగలు, దెబ్బతిన్న ఫీడర్ల పునరుద్ధరణ త్వరితగతిన చేపట్టాలని తెలిపారు. విద్యుత్‌కు అంతరాయం లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు.

------------------------------

కృష్ణాజిల్లాలో ఈ ఉదయం జరిగిన రహదారి ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. జిల్లాలోని హనుమాన్ జంక్షన్ బైపాస్‌లో ఒక ద్విచక్ర వాహనం వెనుక నుంచి లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై వెళ్తున్న ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారని పోలీసు అధికారులు తెలిపారు. మృతులను పశ్చిమ గోదావరి జిల్లా దేవరపల్లికి చెందిన వారిగా గుర్తించామని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని తెలిపారు.

------------------------------

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఈరోజు లాభాలలో కొనసాగుతున్నాయి. మధ్యాహ్నం ఒంటిగంట సమయానికి సెన్సెక్స్ 310 పాయింట్ల లాభంతో 82 వేల 68 వద్ద ట్రేడవుతుండగా, నిఫ్టీ 80 పాయింట్ల లాభంతో 25 వేల 50 వద్ద ట్రేడవుతోంది.

------------------------------

పశ్చిమ మధ్య బంగాళాఖాతం దాని ఆనుకొని ఉన్న కోస్తాంధ్రప్రదేశ్ మీదుగా ఉపరితల ఆవర్తనం నెలకొని ఉందని అమరావతిలోని భారత వాతావరణ కేంద్రం తెలిపింది. దీని ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు అనేక చోట్ల కురిసే అవకాశముందని వాతావరణ శాఖ అధికారి తెలియజేస్తూ...

వాయిస్..20 సెకన్లు

======================